

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

ఆదివారం 21 డిసెంబర్ 2025

పేజీలు 8


# రాజంపేట జిల్లా సాధనకు ఐక్యత



- ✦ చిట్వేల్ ర్యాలీలో టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్
- ✦ ప్రజల ఆకాంక్షే రాజకీయ లక్ష్యం- రాజంపేట ఉద్యమంలో రూపానంద రెడ్డి ,అరవ శ్రీధర్
- ✦ జిల్లా హెూదా కోసం గళం విప్పిన నాయకత్వం

**చిట్వేల్,మేజర్ న్యూస్ :** రాజంపేట జిల్లా కేంద్రం సాధనకు రాజకీయ బలం చేకూరుతుంది. రైల్వేకోడూరు నియోజకవర్గంలో రాజంపేట జిల్లా కేంద్ర సాధన ర్యాలీను ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ ముందుండి నడిపించారు. ప్రజలతో, పలు స్కూలు పిల్లలతో కలిసి రాజంపేట జిల్లా ఉద్యమానికి మద్దతు పలికారు.రాజంపేట జిల్లా సాధన లక్ష్యంగా చిట్వేల్ పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొని ర్యాలీకి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రాజం పేటను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతానికిసమగ్రఅభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజలకు పరిపాలనా సేవలు మరింత దగ్గరగా చేరుతాయని, యువతకు విద్య, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రాజంపేట జిల్లా సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరంఉందని వారు పిలుపునిచ్చారు.అరవ శ్రీధర్ మాట్లాడుతూ రాజంపేటను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజల న్యాయమైనఆశయం.జిల్లా హెూదాతో పరిపాలన ప్రజలకు దగ్గరవుతుందని, అభివృద్ధి మరింత వేగం అందుకుంటుందని" తెలిపారు. ఈ ర్యాలీలో పలు పాఠశాలలకు

మిగతా 2లో



స్వర్ణాంధ్ర – స్వచ్ఛ రాజంపేట లక్ష్యంగా

# ముందుకు సాగుదాం

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



మిగతా 2లో

**సిద్ధవటం,మేజర్ న్యూస్ :** పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించ వచ్చునని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియ జేశారు.శనివారం సిద్దవటం మండలం భాకరాపేట నందు స్వర్ణాంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అధికారులు మరియు నాయకులతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు.ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమ వుతుందని,పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించు కోవచ్చునని చమర్తి తెలిపారు. అదేవిధంగా పరిసరాల శుభ్రత అంటే ప్రభుత్వం లేదా పారిశుద్ధ్య బాధ్యత అనే ఆలోచనను పక్కనపెట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే



# పోలో పల్లిలో అభివృద్ధి బాట

రైతు సేవ కేంద్రం, సచివాలయాన్ని ప్రారంభించిన టీడీపీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్




**చిట్వేలి, మేజర్ న్యూస్ :** చిట్వేల్ మండలంలోని పోలోపల్లి పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన రైతు సేవ కేంద్రం మరియు గ్రామ సచివాలయాన్ని లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,ముక్కా సాయి వికాస్ రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ

మిగతా 2లో

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంద ప్రతి గ్రామంలో చేపట్టాలి



కలకడ గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**కలకడ, మేజర్ న్యూస్:** కలకడ మండలము కలకడ గ్రామపంచాయతీ నందు జిల్లా కలెక్టర్ స్వర్ణాంధ్ర స్వచ్ఛంంద్రా కార్యక్రమంలో భాగంగా పర్యటించడం జరిగింది. ఎస్ డబ్ల్యు పి సి షెడ్ సందర్శించడం జరిగింది. ఎస్ డబ్ల్యు పి సి షెడ్ నందు జిల్లా కలెక్టర్ తడి,పొడి చెత్త వేరు చేయు విధానము, వర్మీ కంపోస్టు తయారీ విధానము,నాదెప్ పిట్ నందు కూరగాయల మొక్కల పెంపకం, వానపాముల వదలడం మొదలైన వాటిలో పాల్గొన్నారు. ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్ థీమ్‌లో భాగముగా కోన పంచాయతీ నేతన్న ఎస్ హెచ్ జి మహిళలు నేసిన చీరలు పరిశీలించారు. అలాగే లోకల్ గా తయారుచేసిన చీపుర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమం తదనంతరము జిల్లా కలెక్టర్ బాటవారిపల్లి మరియు మోడల్ స్కూల్ విద్యార్థులు, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, ఎస్ హెచ్ జి లీడర్స్, సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు కలిసి ర్యాలీగా ఎస్ డబ్ల్యు పి సి షెడ్ నుండి కలకడ బస్ స్టాండ్ వరకు రావడము జరిగింది. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి మరియు పొడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానాన్ని అలాగే రీసైకిల్ ప్రొడక్ట్స్ వాడకము చేయాలని, పచ్చదనం పెంచాలని

మిగతా 2లో



## రాజంపేట జిల్లా సాధనకు ఐక్యత



చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్య ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజంపేట జిల్లా సాధనకు తమ మద్దతు ప్రకటించారు. విద్యార్థుల ఉత్సాహభరిత నినాదాలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా సాగింది. రాజంపేట జిల్లా సాధనకు ఈ ర్యాలీ మరింత బలాన్ని ఇచ్చిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.ఈ ర్యాలీలో ఎడ్యుకేషనల్ జేఏసీ ప్రెసిడెంట్ ముత్యాల పెంచలయ్య, జనరల్ సెక్రెటరీ పన్నీరు రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ విక్టరీ నరసింహారెడ్డి, జాయింట్ సెక్రెటరీ మల్లికార్జున్ నాయుడు, మాదినేని నరేష్ బాబు, సుదర్శన్ రెడ్డి రెడ్డయ్య. జేఏసీ గౌరవ అధ్యక్షులు ఎస్ ఎన్ శ్రీనివాసులు, ట్రెజరర్ ఏ గోపీనాథ్, సిజేఏసీ తరపున ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర – స్వచ్ఛ రాజంపేట లక్ష్యంగా ముందుకు సాగుదాం

అందరూ ఆరోగ్యంగా ఉంటారన్న భావన పెంపొం దించుకోవాలని చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు.అంతకుముందు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి, అనంతరం చమర్తి చీపురు చేతబట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,సర్పంచ్ ప్రతాప్ నాయుడు,రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు,ఒంటిమిట్ట జడ్పీటిసి ముద్దు కృష్ణారెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సుగవాసి చప్పిడి నియామకాలపై అభినందన సభ

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :**అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా సుగవాసి ప్రసాద్ బాబు, టి సుండుపల్లి మండల అధ్యక్షునిగా చప్పిడి రమేష్ నాయుడు ఎన్నికను అభినందిస్తూ కువైట్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఎన్నారై నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తునహాజరైన ఈ సభకు ముఖ్యఅతిథిగా మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి సేవ చేసిన కుటుంబాలను రాష్ట్ర అధినాయకత్వం గుర్తించి పదవులు ఇవ్వడం జరిగిందని,రాష్ట్ర అధినాయకత్వం పార్టీకి సేవ చేసిన వారిని ఎన్నటికీ మరోదని అన్నారు.ఎన్ఆర్ఐ తెదేపా నాయకులు కంచన రెడ్డి శేఖర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం తెదేపాకు సేవ చేసిన నాయకులకు పదవులు లభించడం పట్ల నిబద్ధత కలిగిన కార్యకర్తల ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని, సుగవాసి చప్పిడి కుటుంబాలకు పదవులను ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువనేతనారాలోకేష్‌లకుప్రత్యేకమైనధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కంచన రెడ్డి శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ నాయకులు ఖాన్ ఆధ్వర్యంలో20 మందికి షాజహాన్ భాష తెదేపాలోకి కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలోపల్లిలో అభివృద్ధి బాట





రైతులకు అవసరమైన సేవలు ఒకే చోట అందేలా రైతు సేవ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అలాగే గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు పాలన మరింత దగ్గర అవుతుందని తెలిపారు. గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను క్రమంగా మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.అరవ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతులు, విద్యార్థులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పోళ్ళో పల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా పోలో పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు సందర్శించారు. పాఠశాలలోని వాటర్ ప్లాంట్ సరిగా పనిచేయడం లేదని తెలుసుకున్న ముక్కా రూపానంద రెడ్డి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వెంటనే మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ అవసరాన్ని అధికారులు మరియు పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకురాగ, దానికి కూడా తాము సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , సచివాలయ ఎంప్లాయిస్, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంద ప్రతి గ్రామంలో చేపట్టాలి

తెలియజేశారు. ఈ కార్యక్రమములో డిపిఓ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ , ఎంపిడిఓ , తహశీల్దార్ , ఎంఈఓ , డిప్యూటీ ఎంపీడీవో, మండల టీచర్స్ , విద్యార్థులు, సంఘమిత్ర లీడర్స్, మహిళలు, అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది, మండల స్థాయి అధికారులు, సర్పంచ్, కలకడ, సింగిల్ విండో చైర్మన్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది,టీడీపీమండలనాయకులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## రూరల్ సిఐని సత్కరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** నూతనంగా రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.కె రోషన్ ని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు సాధారంగా కలసి శాలువా పుష్పగుత్తులతో సత్కరించారు.ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రూరల్ మండలాల్లో దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు మరియు కుల వివక్ష చూపుతున్నవారి పట్ల వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసు కోవాలనిఎస్సీఎస్టీ అట్రాసిటీస్ కేసులు నమోదు అయిన వెంటనే నిందితులపై చట్ట పరమైన చర్యలు తీసుకుని వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాల న్నారు. నెలలో ఒకరోజు దళిత వాడల్లో పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దళితులను చైతన్యవంతం చేయాలని సిఐని కోరడమైనదన్నారు. అందుకు సానుకూలంగాస్పందించిన సిఐ అన్ని వర్గాల వారికి అండగా ఉంటామని చట్టాన్నిసం రక్షిస్తామని హామీ ఇచ్చారనివారన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లానాయకుల అబ్బవరం నాగయ్య అబ్బవరం రవి కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనహృదయనేత జగనన్నకి జన్మదిన శుభాకాంక్షలు

– వైసీపీ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు షెహనాజ్ బేగం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** జనహృదయనేత,వైఎస్సార్సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రివై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి పార్టీ నాయకులు,ప్రజలు తరపున వైసీపీ అన్నమయ్య జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు షెహనాజ్ బేగం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే నాయకుడిగా,ఆనతి కాలంలోనే దేశ రాజకీయాలను ఆకర్షించిన సమర్థవంతమైన యువనేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.తన తండ్రి స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి నుండి రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి 2019 నుండి 2024 వరకు ఏపీ ప్రజలకు సుపరిపాలన అందించారని,నవరత్నాలు సంక్షేమ పథకాలనుతీసుకొచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని,తద్వారా తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లారని కొనియా డారు.ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారని ప్రశంసించారు. డిసెంబర్ 21వ తేదీ నేడు (ఆదివారం) వాడవాడలా జగనన్న పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.



# ఘనంగా అంబేద్కర్ సేన ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువులో భారతీయ అంబేద్కర్ సేన ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద బాస్ నాయకులుకుటుంబసభ్యులుఇతరబాస్‌సిద్ధాంతాలను గౌరవించు నాయకులు పాత్రికేయులు భారతీయ అంబేద్కర్ సేన జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన ఆవిర్భావ దినోత్సవం వేడుకలు 14 సంవత్సరాలుగా భారతీయ అంబేద్కర్ సేన బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను సంస్కరణలనుముఖ్యంగా మదనపల్లె జిల్లా ఏర్పాటుకు ముఖ్యపాత్రవహించినటువంటిఅలుపెరుగనినాయకుడు పిటిఎం శివప్రసాద్‌సేవలనుకొనియాడారు. కార్యక్రమంలోబాస్‌మండలఅధ్యక్షుడు,చాట్ల నరసింహ,మంత్రాలరమణ,అన్న,సిపిఐఅంజప్ప,రెడ్డప్ప, రామప్ప,దేగాని హరి, నరసింహులు,మధుసిపిఎంనాయకులు,బాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలలో విజయం సాధించిన టీమ్‌కు ప్రోత్సహక బహుమతి

**సుండుపల్లి మేజర్‌న్యూస్** : రాజంపేట ఉపాధ్యాయుల డివిజనల్ స్థాయి క్రికెట్‌పోటీలలోఘనవిజయం సాధించిన సుండుపల్లి మండల ఉపాధ్యాయుల టీం ను రాయవరం ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు నాయక్ సత్కరించి వారికి ముందుగా ప్రకటించిన విధంగా వారికి 5116/- రూపాయలను అందించారు.. ఈ సందర్భంగా వారు మాటాడుతూ మండల ఉపాధ్యాయుల టీం చాలా ఉత్సాహంగా పాల్గొని డివిజన్ స్థాయి లో రాణించడం సంతోషంగా ఉందని చెప్పారు.. అలాగే ఆటలు పిల్లలకే కాదు అందరికీ అవసరమే అని ఆటల వల్ల మానసిక,శారీరక ఆరోగ్యం లభిస్తుంది అని, ఈ క్రికెట్ చూడటంతో తనకు ఉత్సాహంగా అనిపించింది అని కచ్చితంగా ఉపాధ్యాయులను తనవంతు ప్రోత్సాహం అందించాలని ఇలా ప్రైజ్ మణి అందిస్తున్నానని.. రేపు జిల్లా స్థాయి లో రానించి విన్నర్ అయితే 10116/- అందిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆటలో పాల్గొన్న ఉపాధ్యాయ క్రికెట్ టీం సభ్యులు ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో లో నాగరాజు నాయక్ ని, ఉపాధ్యాయుల క్రికెట్ టీం కు టీ-షర్ట్స్ ను అందించిన అన్నమయ్య జిల్లా ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి ఆరిఫుల్ల ని ఘనంగా సన్మానించారు.. దీనిపై పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.. ఈ కార్యక్రమం లో రాయవరం హెచ్ ఎం అమృనాయక్, మండల ప్రధాన ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



# ములకలచెరువు మండల యుటిఎఫ్ అధ్యక్షుడిగా వెంకటరమణ,కార్యదర్శిగా బావాజన్..





**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని శనివారం మండల కేంద్రంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆదినారాయణ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రచురణల కమిటీ కన్వీనర్ విజయ్ కుమార్ లు యుటిఎఫ్ మండల అధ్యక్షుడి వెంకటరమణ, కార్యదర్శిగా బావాజన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరవేగంగా మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సంసిద్ధులు కావాలని ,డిజిటల్ విద్యతోపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆధునిక పద్ధతులు అలవర్చుకొని బోధన సాగించాలని అన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రైమరీ పాఠశాలలో 1:20 గాను హైస్కూల్లో 1:30 గాను ఉండాలని కోరారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం యుటిఎఫ్ మండల అధ్యక్షుడి వెంకటరమణ, కార్యదర్శిగా బావాజన్, గౌరవ అధ్యక్షులుగా నర్సిరెడ్డి, సహాధ్యక్షులుగా వెంకటరమణ, జిల్లా కౌన్సిలర్లుగా ఆనంద రెడ్డి, సిద్ధారెడ్డి, హరిబాబు , మండల కార్యదర్శిగా ప్రభావతి, రఫీ, రాధిక, కవిత, రామచంద్రలను ఏకగ్రీవంంగా ఎన్నుకున్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న చప్పిడి రమేష్ నాయుడు



**సుండపల్లి మేజర్‌న్యూస్** : భారత ప్రభుత్వ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సుండుపల్లి మండలం కస్తూర్బా గాంధీ పాఠశాల నందు మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు విద్యార్థినీలతో కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులతో కలిసి చప్పిడి రమేష్ నాయుడు ఆవరణములో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం బృహత్తరమైన కార్యక్రమము అని స్వచ్ఛత మానవాళి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పర్యావరణాన్ని కూడా శుభ్రంగా ఉంచుకుని బాధ్యతను తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని లు,టిడిపి నాయకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మదనపల్లె జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- ఏపిఐఐసీ డైరెక్టర్ డాక్టర్ మఘోర్స్ మహేష్ స్పష్టం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏపీలో 27వ జిల్లాగా ఏర్పాటు కానున్న మదనపల్లెలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపిఐఐసీ) డైరెక్టర్ డాక్టర్ మైఘోర్స్ మహేష్ స్పష్టం చేశారు. జిల్లాలో పారిశ్రామిక వాడల అభివృద్ధి,అత్యున్నత స్థాయి మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏపీఐఐసి కడప,అన్నమయ్య జిల్లాల రీజనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి మరియు డిఈ కమలాకర్లతో మదనపల్లి జిల్లా పారిశ్రామిక వాడల్లో ఉన్న సమస్యలు కల్పించాల్సిన మౌలిక వసతులు,ముఖ్యంగా మదనపల్లి,తంబళ్లపల్లి నియోజకవర్గాలలో కొత్తగా ఏర్పాటు చేయాల్సినటువంటి ఎంఎస్‌ఎంఈ పార్కులు మరియు పీలేరు నియోజకవర్గంలో కల్పించవలసినటువంటి మౌలిక సదుపాయాలు గురించి అలాగే ములకలదిన్నె ఆటోనగర్ మరియు వలసపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్లో జరుగుతున్న రోడ్లు,డ్రైనేజీ సిస్టం పనుల గురించి చర్చించారు. ఈ నెల 29వ తేదీన జరుగనున్న ఏపీఐఐసి 250వ బోర్డు మీటింగులో ప్రస్తావించాల్సిన విషయాలు గురించి చర్చించారు. ఆటోనగర్ కు సంబంధించి ప్లాట్లను అర్హులకుత్వరగాకేటాయించాలని,అలాగే తంబళ్లపల్లి ,మదనపల్లిలో ఏర్పాటు చేయబోతున్న ఎంఎస్



ఎంఈ పార్కులకు భూ సమీకరణను పూర్తిచేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అతి త్వరలో ప్రారంభించి ప్రజలకి అందుబాటులో తీసుకురావాలన్నారు. అలాగే మదనపల్లి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఇండస్ట్రియల్ పాలసీ గురించి విరివిగా అవగాహన సదస్సులు నిర్వహించి మదనపల్లి జిల్లాను ఇండస్ట్రియల్ హబ్బుగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి అధికారులు పాల్గొన్నారు.

# పట్టణంలో రోడ్డు ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : మదనపల్లె పట్టణంలో రోడ్డు ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం అన్నమయ్య జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయ ఆవరణలో సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి,హరిశర్మ,ఐటియుసి నాయకులు కృష్ణమూర్తి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే విపరీతమైన వాహనాల రద్దీ,ప్రజల రాకపోకలతో తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రజలు అవస్థలు పడుతున్నా మదనపల్లె జిల్లా కేంద్రంగా ఏర్పడబోతోందని వివరించారు. 1960లో మదనపల్లి మున్సిపాలిటీగా ఏర్పడినప్పుడు ఏర్పాటు చేసిన రోడ్లే ఈ రోజుకి ఉన్నాయని,పట్టణంలోని రోడ్లు పూర్తిగా ఆక్రమణకు గురైన ఫలితంగా ట్రాఫిక్ ఆటంకాలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లేక,బెంగళూరు వైపు వెళ్లే పెద్దపెద్ద వాహనాలన్నీ పట్టణంలోకి వస్తున్న ఫలితంగా మరింత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా కేంద్రమైన తర్వాత ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఏర్పడడం,ఆ ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజల రాకపోకలు సాగించడం జరుగుతుందని దీనివల్ల మరింత ట్రాఫిక్ పెరిగే అవకాశం ఉందని తెలిపారు. పట్టణంలో ఉన్న రోడ్లన్నీ ఆక్రమణలు పాల్పడ్డారని,రోడ్డు ఆక్రమించుకోవడమే కాకుండా,వాళ్ళ బిల్డింగ్‌ల ముందు చిన్న తోపుడు బండ్లు,బంకులు పెట్టించి,వారి వద్ద వేల రూపాయలు బాడుగలు (అద్దెలు) వసూలు చేసుకొని దోపిడీకి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని జరిపి,ఈ ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేయాలని,దానికి వెనువెంటనే ఈ రోడ్ల ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సీటీఎం రోడ్డులో ఫ్లైఓవర్ పనులు ప్రారంభించాలని,కదిరి రోడ్డులో నుంచి బెంగళూరు రోడ్డుకి, బెంగళూరు రోడ్డు నుంచి పుంగనూరు రోడ్డుకి లింకయ్యే విధంగా బైపాస్ రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలో ఉన్న వారపుసంతను టమోట మార్కెట్ యార్డుకు,మార్కెట్ యార్డును పట్టణ బయటకు తరలించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ అభివృద్ధి చెయ్యాలని,ఫుట్ పాత్ ఏర్పాటు చేయాలని,పట్టణంలోని ప్రజలు,వాహనదారులు అందరికీ ట్రాఫిక్ అవగాహన కల్పించాలని కోరారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రజలు,ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలతో ఐక్య కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

# మల్లెం కొండు సురేష్ బాబు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణం పాత బజార్ లో ఉండువ్యాపారవేత్త మల్లెం కొండు సురేష్ బాబు అకస్మాత్తుగా మరణించారని తెలుసుకొనిఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతేకాకుండా ఆర్యవైశ్యులందరూ ఆయన పార్థివ దేహాన్ని సందర్శించినారు వాడితోపాటు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు పార్టీ నాయకులు అందరూ ఆయనకు ఘనంగానివాళులుఅర్పించడంజరిగినది. అనంతరంవారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలా ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్సిటీలో ఘనంగా ఎన్‌సిసి క్యాడెట్స్ పేరెంట్స్ డే



– హాజరైన ఎన్.సి.సి కెప్టెన్ డాక్టర్ ఎన్.నవీన్ కుమార్

**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టూ బి యూనివర్సిటీ నందు ఎన్.సి.సి క్యాడట్స్ బి సర్టిఫికెట్,సి సర్టిఫికెట్ క్యాడెట్స్ వారి తల్లితండ్రులతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్.సి.సి కెప్టెన్ డాక్టర్ ఎన్.నవీన్ కుమార్ మాట్లాడుతూ మిట్స్ నందు ఎన్.సి.సి క్యాడెట్స్ సాధించిన పథకాలు గురించి,అదేవిదంగా ఎన్.సి.సిలో చేరడం వలన కలిగే ప్రయోజనాలు, వారికి ఆర్మీ,నేవీ,ఎయిర్ ఫోర్స్‌లో చేరడానికి వారికి ఎలా ఉపయోగ పడుతుందో వంటి అంశాల గురించి తెలుపుతూ మిట్స్ యూనివర్సిటీ నందు ఎన్.సి.సి విద్యార్థులు సాధించినవిజయాలు,వారుదేశ వ్యాప్తంగా పాల్గొన్న క్యాంపులు,దాని వలన వారికి వచ్చిన సర్టిఫికెట్స్, యూనివర్సిటీకి వచ్చిన గుర్తింపు గురించి తెలిపారు.అదేవిధంగాఎన్.సి.సిలో విద్యా ర్థులు చేరడం వలన వారిలో క్రమశిక్షణ, దేశానికి సేవ చేయాలనే ఆలోచన విధానం అల వడుత యాని, ప్రస్తుతంచాలామందిఇంజనీరింగ్‌తరువాత సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగాలు వస్తాయని అను కోవడం కూడాతప్పుఅని,ఇంజనీరింగుతోపాటు ఎన్.సి.సిలో సి సర్టిఫికెట్స్ పొందడం వలన వారికి అర్మడ్ ఫోర్సులలో చేరడానికి సులువుగా ఉం టుందని, విద్యార్థులతల్లితండ్రులకు తెలిపారు. సమావేశంలో ఎన్.సీ.సి కో–ఆర్డినేటర్ పూజారి రాజేష్,ఎన్.సి.సి క్యాడెట్స్,వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం



**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** నేడు ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా విజయవంతం చేద్దామని సంబేపల్లి సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా శనివారం సంబేపల్లిలో అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. పోలియో వ్యాధిని నిర్మూలిద్దాం, నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదాలతో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. మండల వ్యాప్తంగా 0 నుండి 5 సంవత్సరాలలోపు 3533 మంది పిల్లలు ఉన్నట్లు తెలిపారు ఐదు రూట్లు 52 బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంబేపల్లి ప్రాథమిక వైద్య కేంద్రం పరిధిలో పీహెచ్సీ బూత్ ఒకటి మొబైల్ బూత్ ఒకటి ట్రాన్సిట్ బూత్ ఒకటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు హై రిస్కఏరియా కింద ఒకటి గుర్తించినట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకోవడమే నూరుల్లా ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం

– జనవరి 23, 24 ,25 తేదీలలో కడపలో భారీ ఇస్తిమా సభలు జయప్రదం చేయండి – నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్టలోని మలకాటుపల్లి క్రాస్ లో వెలసిన నూరుల్లా ట్రస్ట్ నందు శనివారం నాడు. నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్ యధావిధిగా పింఛన్ కార్యక్రమం నిర్వహిం చారు.జనవరి 23 నుంచి 25 వరకు కడపలో ఇస్తిమా సభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇరుగు పొరుగుకు చేతనైన సహాయం చేయాలిమానవత్వాన్ని కలిగి ధర్మాన్ని ఆచరించాలిదానధర్మాలు చేస్తే సంపద మరింత వృద్ధి అవుతుంది.జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ఛైర్మెన్ డా.క్వారీ అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఇస్తిమాసమావేశాలు వచ్చే జనవరి 23,24,25 వ తేదీలలో కడప నగరం సమీపంలోని కొప్పర్తిలో నిర్వహిస్తున్నట్లు జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మెన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్ తెలిపారు.శనివారం నూరాబాద్ లోని మదరసా జామియా నూరుల్ ఇస్లాం ఆవరణలో పేదలకు ఆర్థిక సహాయం, ఆయుర్వేద మందులు, పండ్లు,గోధుమ పిండి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కడప లో నిర్వహిస్తున్న దీని ఇస్తిమాకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన అన్ని జిల్లాల నుంచి సుమారు 5 లక్షల మంది తరలి వస్తారని అంచనా ఉందన్నారు. ఇప్పటికే స్థలం చదును చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. దైవ మార్గంలో నడిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఇజ్తిమా కు డిల్లీ , హైదరాబాద్ నుంచి మత పెద్దలు వస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఇస్తిమాకు రావచ్చని, దైవ సందేశాన్ని వినవచ్చని తెలిపారు.మానవులు మానవత్వంతో జీవించాలని, సృష్టికర్తను ప్రార్థించాలని తెలిపారు. తమ ఇరుగుపొరుగు వారి పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని



సూచించారు. దానధర్మాలు ఎక్కువగా చేస్తే సంపద ఏమాత్రం తరిగిపోదని.. దేవుడు అలాంటి వారికి మరింత సంపదను ఇస్తాడన్నారు. అల్లా కృపతో జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ద్వారా పేదలకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తున్నామని వివరించారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో జీవించాలని,ధర్మ మార్గంలో నడవాలని హితవు పలికారు. సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తే, పేదల ఆకలి తీర్చడంతో పాటు అభాగ్యులను ఆదుకున్న వారము అవుతామని ఆయన వివరించారు. కడపకు చెందిన ముస్లిం ప్రముఖులు అక్బర్ మాట్లాడుతూ ఇస్తిమాలో ముస్లిం మత పెద్దలు బోధించే జీవిత సత్యాలను తెలుసుకోవాలంటే తప్పనిసరిగా రావాలని కోరారు. ప్రతి ఒక్కరిలోనూ భక్తి భావం పెంపొందాలని అప్పుడే మానవజాతి అంతా సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు. మన కడపలో భారీ స్థాయిలో ఇస్తిమా నిర్వహించడం మనందరికీ ఎంతో గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,దివ్యాంగులు,ఇమామ్ లు,మౌజన్లు పాల్గొన్నారు.

# ఆపాది ప్రాంతాల సర్వే పథకం పై శిక్షణ



**వీరబల్లి మేజన్ న్యూస్** : వీరబల్లి మండల పరిషత్ కార్యాలయం లోని సమావేశ భవనంలో కేంద్ర ప్రభుత్వంబుబు అమల్శ చేస్తున్న గ్రామ ఆబాది ప్రాంతాల సర్వే పథకం గురించి శనివారం పంచాయ తీ కార్యదర్శులు, గ్రామ సర్వేయర్ లు, గ్రామ రెవిన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు మరియు డిజిటల్ అసిస్టెంట్స్ కు ఎంపీడీఓ గౌస్ భాషా మరియు డిప్యుటీ ఎంపీడీఓ జ్యోతీశ్వర రాజు ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణా శిబిరం లో డిప్యుటీ ఎంపీడీఓ జ్యోతీశ్వర రాజు మాట్లాడుతూ డ్రోన్ సర్వే, జియో మ్యాపింగ్ ద్వారా గ్రామంలో ఇళ్లున్న ప్రాంతాల్ని కొలిచి,ప్రతిఇంటిస్థలానికిస్పష్టమైన బౌండరీలతో మ్యాప్ తయారు చేస్తారని,ఆ సర్వే ఆధారంగా ప్రతి యజమానికి ప్రాపర్టీ కార్డు ఇస్తారని,ఇది లీగల్ యాజమాన్య పత్రం లా పనిచేస్తుందని,ప్రజలకు లాభాలుఇల్లు–స్థలం మీద యాజమాన్యం క్లియర్‌గా రికార్డుల్లో ఉంటందంతో తగాదాలు, కోర్టు కేసులు తగ్గుతాయని, ప్రాపర్టీ కార్డు ఉండడం వల్ల ఆస్తిని బాంధకంగా పెట్టుకుని బ్యాంకులనుంచి లోన్లు తీసుకోవడం సులువవుతుందని తెలిపారు. సర్వే జరిగే గ్రామంలో స్వామిత్వ పథకం ద్వారా డ్రోన్ సర్వే చేసి, ప్రతి ఇంటికి ప్రాపర్టీ కార్డుఇచ్చి,ప్రజలఆస్తి హక్కులను స్పష్టం చేయబోతున్నారుబీ దీంతో తగాదాలు తగ్గి,లోన్లు,పన్నులవ్యవస్థ,గ్రామ ప్లానింగ్ సులభమవుతుందని తెలియచేసారు.

# 0–5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించండి

– మండల విద్యాశాఖ అధికారి రెడ్డిశేఖర్ పిలుపు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** 0–5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని,మండల విద్యాశాఖ అధికారి రెడ్డిశేఖర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ పోలియో నివారణకు అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు ఉన్న బిడ్డలందరికీ రెండు చుక్కలు పల్స్ పోలియో వేయిద్దాం,పోలియోను నివారిద్దామన్నారు.బి.కొత్తకోట మండలంలో54కేంద్రాలలో(బూతులలో),అంగన్వాడిసెంటర్లు,సచివాల యాలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్,బస్టాండులు,పాఠశాలల నందు ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పల్స్ పోలియో చుక్కలు వేయబడునన్నారు.ప్రతిఒక్కరూతప్పక ఈ అవకాశాన్ని వినియోగించుకుని సున్నా నుండి ఐదు సంవత్సరములోపు పిల్లలందరికీ కూడా వేయించవల సినదిగా ప్రదర్శననిర్వహించడంజరిగిందన్నారు.కార్యక్రమంలోహెల్త్అసిస్టెంట్స్, హెల్త్ సూపర్వైజర్లు,ఆశావర్కర్లు,అంగన్వాడిటీచర్స్,కేజీబీవీవిద్యార్థులు పాల్గొన్నారు.




# ఆదిత్య కళాశాలలో ఏఐపై విద్యార్థి నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాప్



– ముఖ్యఅతిథిగా హాజరైన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళీధర్ కుర్ని

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్ (యూజీసీ – అటానమస్)లో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ మరియు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ సంయుక్తంగా శనివారం ఒకరోజు విద్యార్థి నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాప్ (వన్ – డే స్టూడెంట్ స్కిల్ డెవలప్మెంట్ వర్క్షాప్)ను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం “ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్ ఐడియేషన్ అండ్ ఎగ్జిక్యూషన్ యుసింగ్ జనరేటివ్ ఎఐ టూల్స్” మరియు “ఐడియా టూ ఇంపాక్ట్ : కన్వెర్టింగ్ ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్స్ ఇంటూ పబ్లికేషన్స్ అండ్ పేటెంట్స్” అనే అంశాలపై రెండు సెషన్లుగా నిర్వహిం చబడింది. ఈ వర్క్‌షాప్‌లో రెండు మరియు మూడవ సంవత్సరం బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మురళీధర్ కుర్ని, అసోసియేట్ ప్రొఫెసర్,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం,అనంత లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ (ఆటోనమస్) అనంతపురం హాజరై విలువైన ఉపన్యాసాలు అందించారు. జనరేటివ్ ఏఐ టూల్స్ ఉపయోగించి వినూత్న ప్రాజెక్ట్ ఐడియాల రూపకల్పన,వాటి అమలు విధానాలు,అలాగే ప్రాజెక్టులను పరిశోధన పత్రాలు మరియు పేటెంట్లుగా మార్పు చేసే విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో 250 మందికిపైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకుంటూ చురుకుగా చర్చల్లో పాల్గొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనా దృక్పథం,ఆవిష్కరణాత్మక ఆలోచనలపై విలువైన జ్ఞానం పొందారు.ఈ కార్యక్రమానికి కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆర్. రామ్మోహన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం.నాగమల్లా రెడ్డి,డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల మార్గదర్శకత్వం వహించారు.కార్యక్రమ నిర్వహణలో ఆర్ అండ్ డి కన్వీనర్ డాక్టర్ పి.గంగాధర్ రెడ్డి మరియు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ బృందం కీలక పాత్ర పోషించారు.విద్యార్థుల అకాడమిక్ మరియు పరిశోధనాత్మక నైపుణ్యాలను పెంపొందించే దిశగా ఇంటరాక్టివ్ మరియు ప్రాయోగిక దృక్పథంతో నిర్వహించిన ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు వెల్లడించారు.



# కంకర క్రసర్ కాలుష్యం వలన ఇబ్బంది పడుతున్న గ్రామస్థులు

## హస్తివారిపల్లి లో పర్యటించిన- జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయి లోకేష్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట మండలం, పెద్ద కారంపల్లి గ్రామపంచాయతీ హస్తివారిపల్లి లో అన్నమయ్య జిల్లా భారతీయ జనత పార్టీ అధ్యక్షులు వసంత సాయి లోకేష్ నేడు శనివారం పర్యటించారు.వివరాలు లోకి వెళ్ళితే... చొప్ప వెంకటరెడ్డి గత ఎనిమిది సంవత్సరాలు క్రితం " కంకర " కు మాత్రమే ప్రభుత్వచే అనుమతులు పొంది తరువాత ప్రభుత్వ అనుమతులు లేకుండా కొండలు గుట్టలను బ్లాస్టింగ్ చేస్తు, బ్లాస్టింగ్ చేయడం వలన బ్లాస్టింగ్ శబ్దనికి చుట్టు ఉన్న గ్రామల ఇంటిలో ఉన్న సామాన్లు మొత్తం అదిరి క్రింద పడుతున్నాయని అలాగే ఇంటి గోడలు పగుళ్ళు తీస్తున్నాయని అలాగే కంకర పౌడర్ వలన కాలుష్యం తొ పంటలు పాడయు మరియు గ్రామస్థుల ఊపిరి తిత్తులు దెబ్బతిని అనారోగ్య పాలవుతున్నామని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.దీనిపై తమరు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అందరు బీజేపీ పార్టీ అధ్యక్షులుకు విన్నవించారు. అనంతరం ఈ విషయమై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ని బీజేపీ అధ్యక్షులు కలిసి కలెక్టర్ కు "కంకర క్రసర్" వలన గ్రామస్తులు పడే ఇబ్బంది సమస్యలను వివరించి గ్రామస్తుల వినతిని వివరించారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అతి త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.



# ఆదాయ వనరులు సృష్టించుకోవడం పై సమావేశం

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం సభా భవనం నందు గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరులు సృష్టించుకోవడం అంశంపై సచివాలయం సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ తరగతులు ఎంపిడిఓ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అందరూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది , ఎంపిడిఓ కే.ఆర్.ఎం. ప్రసాద్, డిప్యూటీ ఎంపిడిఓజి. మలయాద్రి , డిప్యూటీ ఎంపిడిఒ. ఎం. పద్మజ మరియు మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి పాల్గొన్నారు.



# ఘనంగా భవిత పాఠశాల విద్యార్థుల ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్** : పుల్లంపేట మండలంలోని స్త్రీ శక్తి ఆఫీస్ నందు అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఇందులో ముఖ్యఅతిధులుగాఎంఈఓచక్రధర్ రాజు, పుల్లంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ మనోజ్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొని పిల్లలని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. పిల్లలకు బాక్స్ లను బహుమతులుగా ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ఐఇఆర్పి లు బి. విజయకుమారి, బి. సునీత, విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘ ఉపాధ్యక్షుడు వాహిద్ పాల్గొన్నారు.

# బోధనోపకరణాల ద్వారా బోధన సులభతరం

**నందలూరు మేజర్‌న్యూస్:** బోధనోపకరణాలను వినియోగించడం ద్వారా విద్యార్థులకు సులభంగా విద్యాబోధన చేయవచ్చని రాయచోటి డివిజన్ డిప్యూటీ డీఈవో లంకాయ నాగయ్య పేర్కొన్నారు.మండలంలోని నాగిరెడ్డి పల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన శనివారం సాయంత్రం జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తాము తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు కృపానందం లీలా కృష్ణయ్య పాల్గొన్నారు.



# అనతి కాలంలోనే పేషంట్ల మన్ననలను పొందుతున్న ఏజే హాస్పిటల్



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా నియోజకవర్గంలో కేంద్రమైన పీలేరు పట్టణం పంచాయతీ కార్యాలయం ఎదుట మల్లెల గ్రౌండ్లో నెలకొల్పబడిన ఏజే వైద్యశాల అనతి కాలంలోనే పేషంట్ల మన్ననలను పొందుతున్నది. విరిగిన ఎముకలు కీళ్లనొప్పులు నడుము నొప్పులు భుజం నొప్పులు కిడ్నీ పచ్చకామెర్లు మోర్చ థైరాయిడ్ డెంగ్యూ పాముకాటు వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్స చేస్తున్నారు. అనుభవజ్ఞులైన నర్సులు ఎల్లవేళలా అందుబాటులో ఉన్నారు. ఏజే వైద్యశాల ఆవరణంలో రెండు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను కూడా పంపిణీ చేశారు. గత వారంలో కె.వి పల్లి మం డలంలోని నూతన కాలువ గ్రామంలో మేము సైతం సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను కూడా ఉచితంగా మందులు కూడా సరఫరా చేశారు. ఇంతవరకు వందల మంది పేషెంట్లు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. స్థానిక మేము సైతం స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాలు జరిగాయి. ప్రముఖ వైద్యులు ఎస్ కే అలీమ్, ఎంబిబిఎస్ ఎమ్ ఎస్ ఆర్తో, డాక్టర్ డి జెన్నిఫర్ ఎంబిబిఎస్ ఎండి జనరల్‌పేషెంట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.










# విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మోటకట్ల హైస్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ కోరారు. శనివారం మధ్యాహ్నం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో గ్యారెంటీ ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి) సాధన కోసం 75 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబరు 8 నుండి ప్రారంభమైన 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక మార్చి 24 వరకు ఉంటుందన్నారు. ఈ కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుపరిచి ప్రతీ విద్యార్థి తెలుగు, పరిసరాలవిజ్ఞానంలో ధారాళంగా చదవడం, రాయడం, గణితంలో చతుర్విద ప్రక్రియలనుపూర్తిస్థాయిలోనేర్చుకునేలాశిక్షణఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కాంప్లెక్స్ జాయింట్ సెక్రటరీ ఖాదర్ వలీ, రిసోర్స్ పర్సన్స్ పీరయ్య, దొరస్వామి నాయుడు, సుమిత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర,పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ




**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లెలోశనివారం ఎంపీడీవో కార్యాలయం నుండిపురవీధుల్లోస్వచ్ఛఆంధ్రకార్యక్రమంలోభాగంగా అధికార యంత్రాంగంతో పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలనిస్పెషల్ఆఫీసర్, జిల్లా ద్వామా పీడీ వెంకటరత్నం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ్యం పాటించి గ్రామాల్లో సేకరించిన తడి పొడి చెత్తతో ఎరువు తయారీ చేసి ఆదాయ వనరుగా మార్చాలని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరిస్తామని అందరి చేత ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ఏపీ డి నందకుమార్ రెడ్డి,ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవోలు మారుతీ కుమార్, ప్రసాద్, ఏఈలు వినోద్ కుమార్, వెంకటరమణ, సుజాత, కార్యదర్శి శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకుడు నరసింహులు, ఉపాధి ఈసి మహేష్, ఉపాధి హామీ, ఐకెపి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## సిఐ కె రామచంద్ర

**కలికిరి మేజర్ న్యూస్:** సైబర్ నేరాలపై, బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ కే రామచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా శనివారంపత్తేగడ పంచాయతీలోని కుక్కలొడ్డు,పాలెం,బాలయ్య కుంట వడ్డిపల్లి గ్రామాలలో సిఐ సిబ్బందితో కలిసి ప్రజలకు సైబర్ నేరాల పైన, బాల్యవివాహాల పైన, రోడ్డు ప్రమాదాల గురించి మరియు ఈ మధ్యకాలంలో చైన్ స్నాచింగ్ జరుగుతున్న విధానాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. అనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ కే రామచంద్ర ఆదేశాల మేరకు గుట్టపాలెం గ్రామపంచాయతీ నందు ఇటీవల జరుగుతున్నటువంటి దొంగతనాలపై ఆటో ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ కే రామచంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## మల్లెంకొండ సురేష్ బాబు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరులో ఆదివారం ఉదయం అకస్మాత్తుగా మృతి చెందిన మల్లెంకొండ సురేష్ బాబు పార్థివ దేహానికి పట్టణంలోని పాత బజారు నందు వారి స్వగృహానికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొరముట్లశ్రీనివాసులుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవు శ్రీనివాసులురెడ్డి తోపాటు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ దశలో ఉన్న గుర్రప్పపాలెం బ్రిడ్జ్‌ను పరిశీలించిన బత్యాల



రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు పట్టణంలోని వెంకయ్యస్వామి దేవాలయం నుండి గురప్పపాలెం పోవు మార్గంలో గుంజన ఏరుపై నూతనంగా 5 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాన్ని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు స్వయంగా విచ్చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జ్ నిర్మాణాన్ని పక్కా ప్రణాళిక బద్ధంగా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సైట్ ఇంజనీర్ కు సూచించారు. అలాగే ఇప్పటివరకు బిడ్జ్ నిర్మాణం బాగా చేశారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మాజీ ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, శ్రీకారం శివయ్య, మనోహర్, పోతురాజు సుమన్, మల్లికార్జున, సాగర్ ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులారా మరవద్దు నేడే పల్స్ పోలియో చుక్కలు

మీ బిడ్డల భవిష్యత్తు మీ చేతుల్లో

రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : నేడే ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం మీ పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది. పోలియో చుక్కలు ప్రతి గ్రామ సచివాలయ ఆవరణలో ఉన్న ప్రతిఒక్కఐదేళ్లలోపల చిన్నారులకు తప్పక పోలియో చుక్కలను వేయించాలని అటు ప్రభుత్వం ఇటు అధికారులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ సూచించారు. ఆంధ్ర రాష్ట్రంలోని 54 లక్షల ఏడు వేల ఆరు వందల అరవై మూడు మంది చిన్నారులకు 38.267 బూతులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. 61 లక్షల 26 వేల 120 డోసులను జిల్లాలకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఒకవేళ ఏదైనా కారణం చేత ఆదివారం 21న పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోలేకపోతే సంబంధిత వైద్య సిబ్బంది 22 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి అందిస్తారని సంబంధిత అధికారులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ప్రతి ఒక మండల, గ్రామ పంచాయతీల లో ప్రతి చిన్న పిల్లలకు ఐదేళ్ల లోపు వారికి పోలియో చుక్కలను వేయించాలని వైద్యులు ప్రభుత్వ సంబంధిత అధికారులు తెలియజేస్తున్నారు.

# చిల్లావాండ్లపల్లిలో అభివృద్ధికి శ్రీకారం



- ముక్కా రూపానంద రెడ్డి చేతుల మీదుగా భూమి సిమెంట్ రోడ్డు నిర్మాణం పూజ
- గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా ముందడుగు
- ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో రూ.19 లక్షల రోడ్ పనులు ప్రారంభం

చిట్వేల్,మేజర్‌న్యూస్ : చిట్వేల్ మండలంలో కూటమి అభివృద్ధి ముద్ర జోరుగా కొనసాగు తుంది. ముక్కా రూపానంద రెడ్డి నేతృత్వం లో చిల్లావాండ్లపల్లె గ్రామంలో రూ. 19 లక్షల రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి.రైల్వే కోడూరు నియోజకవర్గంలో గ్రామాభివృద్ధిపై ముక్కా రూపానంద రెడ్డి స్పెషల్ ఫోకస్ చేశారు. చిట్వేల్ మండలం తిమ్మయ్య గారి పల్లి పంచాయతీ పరిధిలోని చిల్లావాండ్లపల్లె గ్రామంలో రూ. 19 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డిచేతులమీదజరిగింది. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. చిల్లావాండ్లపల్లి గ్రామ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సిమెంట్ రోడ్ నిర్మాణంతో రాకపోకలు సులభమవుతాయని, గ్రామ అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి పంచాయతీకి అవసరమైన పనులు దశలవారీగా చేపడతామని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో గుత్తి నరసింహ, మాదాసు నరసింహ, ఉప్పలపాటి శివప్రసాద్ రాజు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషిచేద్దాం

- మదనపల్లి డిప్యూటీ తహసిల్దార్ ఎన్.ఫిరోజ్ ఖాన్ పిలుపు - వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో పల్స్ పోలియో పోస్టర్లు విడుదల



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : పోలియో రహిత సమాజంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మదనపల్లి మండల డిప్యూటీ తహసిల్దార్ ఎన్. ఫిరోజ్ ఖాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నీరుగట్టువారి పల్లిలో ఆదివారం జరిగే పల్స్ పోలియో పోస్టర్లను వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు మౌలాలి అధ్యక్షతన మదనపల్లి డిప్యూటీ తహసిల్దార్ ఎన్. ఫిరోజ్ ఖాన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియోపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించడం ద్వారానే పిల్లల భవిష్యత్తు భద్రంగా ఉంటుందన్నారు. మదనపల్లి పరిధిలో నేడు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇం దుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు. అప్పుడే పుట్టిన పిల్లలు నుండి ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పకుండా చుక్కలు వేయించాలని సూచించారు. అనంతరం మౌలాలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన పిల్లలనుంచిఐదుసంవత్సరాలలోపువరకు పోలియో చుక్కలు వేయించి,పోలియో బారిన పడకుండా కాపాడాలని కోరారు. పోలియో మహమ్మారి బారిన పడితే జీవితకాలం వైకల్యంతో ఉంటారని,కావున తల్లిదండ్రులు బాధ్యతగా వైకల్యానికి దూరంగా పిల్లల భవిష్యత్తు కోసం చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో వికలాంగుల సంఘనాయకులు కంచర్ల వెంకటరమణ నాయుడు,చంద్రశేఖర్,సుధీర్ బాబు,అక్కినేని నాగేశ్వర రావు,నాగేశ్వరావు, చిరం జీవి,మోహన్ రెడ్డి,సుధీర్ బాబు, మల్లికార్జున,స్టోర్ మస్తాన్ పాల్గొన్నారు.

# మహిళా వైద్యురాలి హిజాబ్ తొలగించడం అమానుష చర్య

- దీనిపై బీహార్ ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి - ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా డిమాండ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఓ మహిళా డాక్టర్ హిజాబుని తొలగించడమంటే మహిళ వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేయడమేనని ముస్లిం ఐక్య వేదిక కడప,అన్నమయ్య జిల్లాల అధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా ఆరోపించారు. శనివారం మదనపల్లి పట్టణం స్థానిక జామియా మసీదు సమీపంలో గల ముస్లిం ఐక్య వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహార్ సీఎం నితీష్ కుమార్ చర్యను తీవ్రంగా ఖండించారు. ఇది మహిళల గౌరవం, ఉనికికి ప్రమాదకరమన్నారు. దేశంలోనే ముస్లిం మహిళలతో పాటు హిందువులు,మహిళా యువతులు కూడా తమ మొహాన్ని దాచుకోవడానికి హిజాబ్ తోపాటు వివిధ పద్ధతులు పాటిస్తారని గుర్తుచేశారు. మహిళ వైద్యురాలికి బాధ్యతలు అప్పగించడానికి నియామక పత్రం అప్పగించే సమయంలో ఆమె మొహం కనిపించే విధంగా ఉండాల్సి ఉంటే మహిళా సిబ్బంది ద్వారా హిజాబ్ ను తియ్యమని చెప్పి ఉండాల్సిందన్నారు. మహిళలకు సంబంధించి సున్నితమైన విష యాలపై సీనియర్ ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందిన నితీష్ కుమార్ స్పందించిన విధానం ఆక్షేపనీయమని పేర్కొన్నారు. ఇలాంటి పద్ధతిని మహిళా సమాజం సమర్ధించదని కావున బహిరం గంగా మహిళ డాక్టర్ కు క్షమాపణ చెప్పటం లేదా తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. ప్రభుత్వ మహిళా డాక్టరుగా ఎంపికై నియామక పత్రాన్ని స్వీకరించేందుకు వచ్చిన ఆమె తన ముఖాన్ని చూపించకుండా హిజాబ్ ధరించిందని విమర్శించడంపైన అభ్యంతరం తెలిపారు. ముస్లిం కుటుంబాలలో ఆనవాయితీగా హిజాబ్ ధరించడం కొనసాగుతూ వస్తోందని, ఈ నేపథ్యంలోనే మహిళా డాక్టర్ కూడా హిజాబ్ ధరించిందన్నారు. పీలేరు నియోజకవర్గప్రధానకార్యదర్శి సయ్యద్ సమీరుద్దీన్ మాట్లాడుతూభారతదేశంలోమహిళలను గౌరవించే సాంప్రదాయం కొనసాగుతూ వస్తోందని గుర్తు చేశారు. ఇలాంటిసంస్కృతిలోస్వయంగా ముఖ్య మంత్రి నితీష్ కుమార్ మహిళా డాక్టర్ హిజాబ్ ను లాగటం ఏమిటని ప్రశ్నించారు. ఇది మహిళా లోకం స్వేచ్ఛను హరించడమేనని పేర్కొన్నారు. ఇప్పటికైనా మహిళా డాక్టరుపై సీఎం చేసిన చర్యను సరిదిద్దుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అడ్వైజర్ ఖాదర్ బాషా,ప్రతినిధులు చాంద్ బాషా,ముజీబ్ యాహసాన్ బాషాలు పాల్గొన్నారు.

# జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, చైర్మన్ ముక్కా రూపనంద రెడ్డి



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం లోని పుల్లంగేరు నుండి కోనయ్యగారి పల్లి పంట కాలువలకు గత 20 సంవత్సరాలుగా నీళ్లు రాక ఇబ్బంది పడుతున్న సమయంలో రైల్వే కోడూర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మరియు కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి కలెక్టర్ గారితోను మరియు సంబంధిత ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి తొందరగా పనులు చేయాలని ఆదేశించగా వెంటనే పనులు ప్రారంభించి ఒక్క నెల లోపలే ఈ పనులు పూర్తి చేసి నీరు వచ్చేటట్లు చేసి ఈరోజు పంటకాలవకు నీరు వచ్చిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్కారూపానందరెడ్డి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి.ఈ.ఈ వినోద్ కుమార్ ఏ.ఈ.ఈ నాగేంద్ర నాయక్ తో కలసి జల హారతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి దాదాపు 200 ఎకరాలకు పైగా కొత్తపేట, వేల్పుల వారి పల్లి, కుమారుని పల్లి,కోనయ్య గారి పల్లి రైతులకు వ్యవసాయానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ముక్కా రూపనందరెడ్డి చొరవతో ఈరోజు మాకు నీళ్లు ఇవ్వడం జరిగిందని చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మాజీ అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు,పోలూరు కృష్ణమ నాయుడు, కేశినేని నారాయణ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ముద్ద సుభాష్ రెడ్డి చుండు ఈశ్వర్ నాయుడు, వెంకటసుబ్బయ్య యాదవ్ తాళ్లూరు నాగరాజ యాదవ్, భీమిశెట్టి నారాయణ, తెలుగు మహిళ సౌభాగ్యవతి,ముక్కాతిరుమల రెడ్డి, దుర్గాప్రసాద్ రెడ్డి,ఎక్స్ ఎంపీపీ కాటాపత్తిన సుబ్బరాయుడు, సర్పంచ్ మణికంఠ,నూకల వెంకటేష్, లక్ష్మీపతి, దయాకర్,జంధ్యం సుబ్రహ్మణ్యం, లక్ష్మణరాజు, వెంకటేశ్వర రాజు, కాకర్ల ప్రభాకర్,సుధాకర్ రెడ్డి, కర్ణం రాజా నాయుడు, రెడ్డియ్య రెడ్డి, కృష్ణం రాజు,ఇందుకూరు రామ్మూర్తి,కరణం బాల, ఓలేటి వెంకట్ మరియు ఎన్. డి. ఏ కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఓబులవారిపల్లెలో స్వచ్ఛ విద్యాలయ కార్యకలాపాలు




**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబుల వారిపల్లిలో ఎస్ఏఎస్ఏ కార్యకలాపాలు, ర్యాలీ, మానవహారం నిర్వహించారు. గాదెల, ఓబులవారిపల్లె తదితర గ్రామాలలో డి2 డి చెత్త సేకరణలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయరావు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ధృవీకరించబడిన గ్రౌండ్ ట్రూథింగ్ ఎస్ డబ్ల్యూ పి సి వర్మీ ట్రూలు తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ విశ్వవిద్యాలయంలో నేడు నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్‌పై వర్క్‌షాప్

– యూనివర్శిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం నందు జాతీయ విద్యావిధానం ఎన్.ఈ.పి - 2020 మరియు నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ పై ప్రత్యేక ప్రాధాన్యతతో భారతదేశంలో విద్యాసంస్కరణలపై దృష్టి సారించే ఒక రోజు వర్క్‌షాపును నేడు అనగా ఆదివారం నిర్వహించనునట్లు యూని వర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల విధాన సంస్కరణలు మరియు ఉన్నత మరియు వృత్తివిద్యలో వాటి ప్రభావవంతమైన అమలు గురించి ఆంధ్రప్రదేశ్ లోని ఇంటర్మీడియట్ అధ్యాపకులకు ఈ వర్క్ షాపును నిర్వహించనునట్లు ఆయన అన్నారు.ఈ వర్క్ షాపుకు ప్రతి ఇంటర్ అధ్యాపకులు పాల్గొనవచ్చునని,ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన అన్నారు.ఉన్నత విద్య మరియు వృత్తి విద్యా సంస్థల నుండి ఉపాధ్యాయులు,విద్యావేత్తలు మరియు అధ్యాపక సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఈ వర్క్‌షాపును నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఉపాధి హామీ పనులు వేగవంతం చేయండి

స్పెషల్ ఆఫీసర్ వెంకటరత్నం



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో అధికారులు తమ శాఖల పనితీరుపై చొరవచూపి సమస్యల పరిష్కరించాలని స్పెషల్ ఆఫీసర్, జిల్లా పీడి వెంకటరత్నం సూచించారు. శనివారం ఆయన మండలంలో పలు ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఆయన ఏపీ డి నందకుమార్ రెడ్డితో కలిసి ఎర్రసాని పల్లెలో ప్రకృతి వ్యవసాయం పంట సాగును పరిశీలించి ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి ప్రతి జాబ్ కార్డు కలిగిన వ్యక్తికి పని కల్పించాలన్నారు. అనంతరం తంబళ్లపల్లె సచివాలయం సందర్శించి రికార్డులు పరిశీలించి స్వామిత్వ సర్వే, సమగ్ర కుటుంబ సర్వే పై ఆరా తీసి పారిశుధ్యం పై దృష్టి సారించాలని హెచ్చరించారు. అనంతరం మల్లయ్యకొండకిందపండ్ల తోటల ప్లాంటేషన్, కరువు పనులు పరిశీలించారు. అనంతరం మల్లయ్య కొండ శివాలయంలో మహా శివుని దర్శించి పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఏవో థామస్ రాజా, కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్వోవెంకటరమణ, పద్మావతి, భాస్కర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే బాస్ లక్ష్యం

– ఘనంగా బాస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** అంబేద్కర్‌ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే భారతీయఅంబేద్కర్ సేన (బాస్) లక్ష్యమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం బాస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా జ్యోతి చౌక్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టపాకాయలు పేల్చి,కేక్ కట్ చేసిన అనంతరం బాస్ జెండా ఆవిష్కరించి బాస్ 14వ వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు.అణగారిన వర్గాల అభ్యు న్నతికి బాస్ నిర్విరామ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.అదేవిధంగా బాస్ కుటుంబ సభ్యులు నాయకులు,అంబేద్కర్ ఆశయాల వారసులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సింగన్న,సచిన్,పలక వెంకటేష్,రామాంజీ ,గంగాద్రి,బండి రమణ,నర్సింహులు, బాబు, రాధాకృష్ణ,విజయ్,కట్ల మండి బాబు,అలివేలమ్మ,సీన,గోవిందు,ఆటోఅంజి,పూల షఫీ,గంగన్న పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి పలుకుదాం

– ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుదాం

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి పలుకుదాం - ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుదామని ప్రజలకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపునిచ్చారు.శనివారం పంచాయతీ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా పంచాయతీ వారు ఏర్పాటు చేసిన చెత్తకుండీలలో వేయాలని తద్వారా మెరుగైన పారిశుద్ధ్యానికి బాటలు వేయాలన్నారు.సింగల్ యూస్ ప్లాస్టిక్ అతివినియోగాన్ని తగ్గించాలన్నారు.పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రజలకు వివరించారు.పంచాయతీ పరిధిలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులను చేపట్టి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నామన్నారు.స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్రలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# టిడిపిలో సమర్ధవంతమైననాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు

– పార్లమెంట్ అధ్యక్షుడిగా ఆయన ఎంపిక శుభపరిణామం – టిడిపి యువనాయకుడు ప్రకాష్ నాయుడు హర్షం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో సుగవాసి ప్రసాద్ బాబు సమర్ధవంతమైన నాయకుడని,టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడిగా ఆయన ఎంపిక శుభపరిణామమని మదనపల్లి నియోజకవర్గం తెదేపా యువనాయకుడు కళిశం ప్రకాష్ నాయుడు హర్షం వ్యక్తం చేశాడు.శనివారం రాయచోటిలో సుగవాసి ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ సుగవాసి కుటుంబం అత్యంత ప్రజాదరణ కలిగిన కుటుంబమన్నారు.స్వర్గీయ సుగవాసి పాలకొండ రాయుడు మాజీ మంత్రి,మాజీ ఎంపీగా విశేషమైన సేవలు అందించారన్నారు.ఆయన రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ప్రసాద్ బాబు నిరంతరం ప్రజా శ్రేయస్సు పరితపిస్తున్నారని,అదేవిధంగా పార్టీ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించారని కొనియాడారు.ఆయన పనితీరును గుర్తించి సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేశారన్నారు.ఆయన సారథ్యంలో తెలుగుదేశం పార్టీ మరింత పటిష్టంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.



# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా ఆగమన - 2కే25

– హాజరైన విద్యాసంస్థల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి – అబ్బురపరిచిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపం లోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా ఆగమన 2కే25 నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి వినూత్న మార్పులు ఉంటాయని అవి టీచింగ్,ప్లేసెమెంట్, అకాడమిక్స్ లో కూడా చాలా క్వాలిటీ తీసుకొస్తామని,ఇంకా విద్యార్థులు అన్నివిధాలా కాలేజీకి సహకరించి,మీరు కూడా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థితిలో నిలిచి కాలేజీకి రోల్ మోడల్స్ ఉండాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ బి.టెక్ ప్రథమ సంవత్సరం 2025 విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వహించి తద్వారా విద్యార్థుల మధ్య స్నేహ సం బంధాలు బాగా ఉండాలని అకాడమిక్స్‌లో మంచి ఉతీర్ణత సాధించాలని,సీనియర్లను గౌరవించి వారి సల హాలను తీసుకోవాలని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ టి.ఎస్. గౌస్‌బాషామాట్లాడుతూ బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు మంచి క్రమ శిక్షణతోవిద్యావిధానంఇంకాప్రస్తుతపోటీప్రపంచంలో మీస్థాయిని పెంచుకోవాలని తెలిపారు.ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ప్రద ర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,ఫ్లాష్ మ్యాబ్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు రుచికరమైన విందు భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలోకళాశాలచైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమణా రెడ్డి,వైస్.ప్రిన్సిపాల్.టి.ఎస్.గౌస్ బాషా,ఆర్ అండ్ డి డైరె క్టర్, డాక్టర్‌బి.డి. వెంకటరమణ,డీన్స్ హెస్. ఓ.డీస్, అధ్యా పకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ఓ బృహత్తర కార్యక్రమం

– నిమ్మనపల్లిలో మానవహారం,భారీ ర్యాలీ



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ఓ బృహత్తర కార్యక్రమమని మండల అధికారులు పేర్కొన్నారు.శనివారం మండల కేంద్ర మైన నిమ్మనపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో విద్యార్థులచే మానవహారం,ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపిడీఓ ఫక్రుద్దీన్ సాహెబ్,ఎంఈఓ పద్మావతి,డిప్యూటీ ఎంపీడీఓ లక్ష్మీపతి,ఏఓ రమేష్ బాబు,ఉర్దూ ఉపాధ్యాయుడు నాదిర్షా వలి,ఉపాధ్యాయులు నీలవేణి, గోపాల్ ,నాదిర్షా గుల్జార్,శీనా హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయరాదని తద్వారా అంటు వ్యాధులు బారిన పడకుండా ఉండాలని అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం అధికారులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు,ఎంఆర్సీ సిబ్బంది మరియు ఎంపీడీవో కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

# చిట్వేల్ మండలంలో అభివృద్ధికి శ్రీకారం

పత్తిగుంటవారిపల్లిలో ముక్కా రూపానంద రెడ్డి –అరవ శ్రీధర్ నేతృత్వంలో సిసి రోడ్ పనులు ప్రారంభం





**చిట్వేలి, మేజర్ న్యూస్ :** చిట్వేల్ మండలంలోని పోలోపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పత్తిగుంటవారిపల్లి గ్రామంలో రూ.10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. పత్తిగుంటవారిపల్లి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యకు ఈ సిమెంట్ రోడ్ నిర్మాణంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ కూటమి నేతృత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఇటువంటి పనులను దశలవారీగా చేపడుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకువస్తామని తెలిపారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# తాగునీరు, పారిశుద్ధ్యానికి పెద్దపీట

ఏఈఈ వినోద్ కుమార్

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని పంచాయితీలకు వచ్చే ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయకుండా కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ వినోద్ కుమార్ సూచించారు. శనివారం ఏవో థామస్ రాజా ఆధ్వర్యంలో మండలంలోని సచివాలయ సిబ్బందితో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పంచాయతీలకు వచ్చిన 16వ ఆర్థిక ప్రణాళిక నిధులు తాగునీరు, పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాలని పంచాయతీలోని ప్రతి పైసా ప్రజా సమస్యల పరిష్కారానికి ఖర్చు చేయాలని సూచించారు. మండలంలో తాగునీటి సమస్యలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ ఎంపీడీవోలు మారుతీ కుమార్, ప్రసాద్, మండలంలోని కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పౌరహక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

– హాజరైన ఉమ్మడి చిత్తూరు జిల్లాల కార్యదర్శి వి.నాగేశ్వరరావు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పౌరహక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను శనివారం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యా లయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి అన్నమయ్య,చిత్తూరు జిల్లాల ఉమ్మడి జిల్లాలకార్యదర్శివి.నాగేశ్వరరావుతోపాటుకార్యకర్తలు సిద్దేశ్వర, సాంబ, ఎం.వి.ప్రసాద్,శివయ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం ప్రాంతంలో గిరిజనులు,ఆదివాసులు,రైతులు తమ హక్కుల కోసం,భూమి కోసం,భుక్తి కోసం దున్నేవాడికి భూమి కావాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కావాలని పెద్దఎత్తున పోరాటాలు చేశారు.ఈ పోరాటాలను ఆనాటి జలగం వెంగళరావు ప్రభుత్వం అతి క్రూరంగా అణచివేసే క్రమంలో ఈ రాజ్య హింసకువ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలకు మద్దతుగా 1973 వ సంవత్సరంలో మేధావులుప్రజాకవిశ్రీశ్రీపత్తిపాటివెంకటేశ్వరరావునాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం ఏర్పడిందన్నారు.ఆనాటి నుండి ఈనాటి వరకు రాజ్య హింసకువ్యతిరేకంగాఅక్రమఅరెస్టులకు వ్యతిరే కంగా బూటకపు ఎన్ కౌంటర్లకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలకు మద్దతునిస్తూ ప్రజల పక్షాన తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉందన్నారు.పౌర హక్కుల సంఘం ఈ పాలక ప్రభుత్వాలు,ప్రజా ఉద్యమాలపైన ప్రజా ఉద్యమ కారులపైన జరిపే హింసను ఎప్పటికప్పుడుఎండగడుతూనేఉందన్నారు.ఇకపోతేకేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీని నిర్మూలించి నక్సలైట్లు లేని భారతావనిని నిర్మిస్తామని దానికి ఒక తేదీని ప్రకటిం చిందన్నారు.ఈ నేపథ్యంలో పౌరహక్కుల సంఘం తన 20వ రాష్ట్ర మహాసభలను తిరుపతిలో స్థానిక సిపిఐ కార్యాలయంలో రెండు రోజులపాటుజనవరి10,11 తేదీలలో జరుపుకుంటుందన్నారు.కావున ప్రజలు, మేధావులు,పెద్ద ఎత్తున పాల్గొని సభలను జయప్రదం చేయాలని కోరారు.

# ఆదాయ వనరులు పెంచేందుకు కృషి చేయండి

– ఎంపీడీవో షూకుర్ సూచనలు

– పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలకు శిక్షణ

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీలలో సొంత ఆదాయ వనరులను పెంచేందుకు సాంకేతిక వ్యూహాలు,రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ 2025–26 కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని బి.కొత్తకోట ఎంపీడీవో షుకూర్ పేర్కొన్నారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు,సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,డీఏలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో సొంత ఆదాయ వనరులు సమకూర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఇందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు.

